


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




నిజామాబాద్

కామారెడ్డి

శనివారం 13 డిసెంబర్ 2025    6 పేజీలు


# ఎన్నికల సమరానికి సై అంటున్న సర్పంచ్ అభ్యర్థులు




## - గ్రామాల్లో వేడెక్కిన ఎన్నికల ప్రచారం

సూర్య,లింగంపేట్

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలో ఈ నెల 14 న జరిగే సర్పంచ్ రెండవ విడత ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఎన్నికలకు 24 గంటల వ్యవధి వుండడంతో సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఎలాగైనా సర్పంచ్‌గా గెలిచి తీరాలని ఓటర్ల ఇంటింటికి తిరుగుతూ ఈ ఒక్కసారి సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండని ఓటర్లను వేడుకుంటున్నారు. కులసంఘాలు, యువతకు తైలాలు అందజేస్తూ విందు, మందుతో ఇంకేం కావాలో చెప్పాలని ఓటర్లను కోరుతున్నారని సమాచారం. సోషల్ మీడియాలో తమకే ఓటు వేయాలని విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులు వాహనాలకు మైకులు అమర్చి గ్రామ గ్రామన గల్లి గల్లిలో ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఏదేమైనప్పటికీ తాను సర్పంచ్‌గా పక్క గెలవాలని ఎన్ని పైసలు ఖర్చయినా పర్వాలేదని డబ్బుకు వెనుకాడకుండా ఓటర్లకు తాయిలాలు అందజేసేందుకు సిద్ధమై ప్రచారంలో నిమగ్నమయ్యారని తెలిసింది. ఒక దిక్కు పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎన్నికలు సజావుగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మందు డబ్బులు పంపిణీ చేయకుండా తనిఖీలు చేపడుతున్నప్పటికీ పోలీసులను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల కల్లుగప్పి ఓటర్లకు సర్పంచ్ అభ్యర్థులు డబ్బులు పంచెందుకు సిద్ధమైనట్లు సమాచారం.



## గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , ఇందూరు జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధి అంటే కేవలం పనులు ప్రారంభించడం మాత్రమే కాదు, ప్రజల అవస రాలను అర్థం చేసుకుని వాటిని సమయానికి అమలు చేయడం ముఖ్య మైంది. సర్పంచ్‌గా ప్రజలతో అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరం. భారతీయ జనతా పార్టీ బలపరిచిన మా అభ్యర్థులు ఇదే నిబద్ధతతో ముందుకు సాగుతున్న నేతలు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వేదికలు, రేషన్ బియ్యం, స్మశాన వాటికలు, ఇంకుడు గుంతలు, డంపింగ్ యార్డు లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, శుద్ధి నీరు, రహదారులు, వెలుగులు, పరిశుభ్రత మొదలగు సంక్షేమ పథకాల పారదర్శక అమలు వంటి అంశాల్లో (మిగతా 2లో)

## గ్రామ సమస్యలపై ముందు నిలవండి

### - సర్పంచ్ లకు ఘన సన్మానం చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని భారీ ర్యాలీగా స్వాగతం పలికిన నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులను అభినందిస్తూ, శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనీ భారీ ర్యాలీ ఇందిరా గాంధీ చౌరస్తా నుండి కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకుంది.కాంగ్రెస్ కార్యాలయంలో (మిగతా 2లో)





## మొక్కజొన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మొక్కజొన్న విక్రయాలు జరిపిన రైతుల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం తొలి విడత డబ్బులు జమ చేసిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మొక్కజొన్న రైతులకు తొలి విడతగా రూ. 10.00 కోట్ల నిధులు విడుదల అయ్యాయని అన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా జిల్లాలో 33 కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి 2,63,016 క్వింటాళ్ళ మొక్కజొన్న సేకరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. క్వింటాలుకు మద్దతు ధర రూ. 2400 చొప్పున ప్రభు త్వం బిల్లులు చెల్లిస్తోందని తెలిపారు. మిగతా మొక్కజొన్న నిల్వలకు సంబంధించి కూడా వెంటవెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేయనుందని కలెక్టర్ సూచించారు.

# ఆదర్శ పంచాయతీ లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి సంధ్యారాణి

**సూర్య బాన్సువాడ**

బాన్సువాడ మండలం ఓటింగ్ దశలు ముగింపు దశకు చేరు కొంటున్న వేళ, మూడో విడత పోలింగ్ నేపథ్యంలో గ్రామాలలో ఎన్నికల వేడి మరింత ముదురుతోంది. పార్టీలకతీతంగా జరిగే గ్రామపంచా యతీ ఎన్నికలైనా, ప్రజా నీకం మద్దతు ఉన్న వర్గాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.ముఖ్యంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సంధ్యా రాణి ప్రచారంలో ఊపందుకు న్నారు.గత ఎన్నికల్లో ఆమె భర్త శ్రావణ్ కుమార్ సర్పంచ్‌గా వ్యవహరించగా, గ్రామంలో జరిగిన అభి వృద్ధిపనులను తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్తూ సంధ్యా రాణి ప్రచారం చేస్తున్నారు.గత పాలనలో చేసిన సేవలు,గ్రామం కోసం చేసిన సేవలను సంధ్యారాణి ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా 50 డబుల్ బెడ్ రూమ్‌ఇండ్లనిర్మాణం చేసి,అర్హులకు అందజేసి నట్టు తెలిపారు.గ్రామంలో ప్రతి వాడా చేరేలా సీసీ రోడ్ల నిర్మాణం,కుల సంఘ భవనాల నిర్మాణం,ఎల్లమ్మ గుడి,అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాల మంజూరు, ఇలా పలు అభివృద్ధి పనులు



గత పాలనలో సాధ్య మైన ముఖ్యమైన విజయా లుగా ప్రజలకు వివరిస్తు న్నారు.మొత్తం మీద గ్రామాభి వృద్ధికి 14 కోట్ల రూపా యలకు పైగా నిధులు కేటాయించి పనులు పూర్తి చేశామని ఆమె గుర్తుచేశారు.

**- జనాభివృద్ధే ధ్యేయం.. సంధ్యారాణి హామీలు..**

మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో బరిలోకి వచ్చిన తాను,భర్త చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని గ్రామాన్ని మరింత ముందుకు నడిపేందుకు సిద్ధమని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లస్థలాలు, పట్టాలు, నిర్మాణాలు,యువతకు ప్రత్యేక క్రీడాస్థలం,గ్రామంలో మౌలిక సదుపాయాలవిస్తరణ,శుద్ధమైన తాగునీటి అందుబాటు,ప్రతి వాడా శుభ్రత, డ్రైనేజీ సమస్యల పరిష్కారం,లాంటివి ప్రాధాన్యతగా చేపడతామని పేర్కొన్నారు.ఫుట్బాల్ గుర్తు ఓటు వేయాలని కోరుతున్నారు.

**- నేతల మద్దతుతో అభివృద్ధికి మరింత ఊపు..**

రాష్ట్ర వ్యవసాయ సలహా దారు లు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, యువ నేత పోచారం భాస్కర్ రెడ్డి ఆశీర్వాదం, సహ కారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని సంధ్యారాణి చెబుతున్నారు. ప్రచారంలో సంధ్యారాణి కి మహిళలతో పాటు యువత నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది.గతంలో శ్రావణ్ చేసిన పనులపై గ్రామస్తుల్లో ఉన్న విశ్వాసం ఈసారి సంధ్యారాణికి అదనపు బలంగా మారింది.ఇంటింటికీ నిర్వహిస్తు న్నప్రచారం,పాదయాత్రలు,మహిళా సంఘాల సమా వేశాలు గ్రామంలో పోటీకి మరింత ఉత్సాహాన్ని తెచ్చా.

# భర్తల సానుభూతి... భార్యల విజయం

**సూర్య రెంజల్**

మండలంలోని రెండు గ్రామపంచాయతీ లో భర్తల సానుభూతి- భార్యల విజయంగా మలుపు తిరిగింది. గురువారం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో రెంజల్ మండల కేంద్రానికి చెందిన తిరుపతి హన్మండ్లు(బుజ్జి) తన భార్యను సర్పంచ్ ఎన్నికల బరిలో నిల్పగా భారీ మెజార్టీతో తిరుపతి లలిత బుజ్జి విజయాన్ని సొంతం చేసుకున్నారు. బుజ్జి గతంలో సర్పంచ్ మరియు ఎంపీటీసీ కి పోటీచేసి రెండుసార్లు ఓటమిని చూశారు. గ్రామంలోని ప్రజలకు సానుభూతి మరియు నిరుపేద కావడంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడని నమ్మకంతో భార్య తిరుపతి లలితకు సర్పంచ్ పీఠానికి అత్యధిక ఓట్లు వేసి విజయానికి తోడ్పాటును అందించారు. సాటాపూర్ లోని లచ్చువార్ నితిన్ తన భార్యను



సర్పంచ్ ఎన్నికల బరిలో నిల్పగా భారీ మెజార్టీతో లచ్చువార్ సుహాసిని-నితిన్ విజయాన్ని సొంతం చేసుకున్నారు.లచ్చువార్ నితిన్ గతంలో సర్పంచ్ కు రెండుసార్లు మరియు ఎంపీటీసీ కి పోటీచేసి ఒక్కసారి పోటీ చేసి ఓటమిని చూశారు.




గ్రామంలోని ప్రజలకు సానుభూతి, అధికార పార్టీ అండతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడని నమ్మకంతో భార్య లచ్చువార్ సుహాసిని సర్పంచ్ పీఠానికి అత్యధిక ఓట్లు వేసి విజయానికి తోడ్పాటును గ్రామ ప్రజలు అందించారు.

# అభివృద్ధిలో ముత్యంపేటను ముందు వరసులో నిలబెడతాం....


## - నూతన గ్రామ సర్పంచ్ ఆశబోయిన అక్షర- శ్రీనివాస్.

**సూర్య కామారెడ్డి**

ముత్యంపేట గ్రామం ఎంతో చైతన్యం గల గ్రామం చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో పెద్ద ఓటర్ లిస్ట్ గల గ్రామం అలాంటి గ్రామంలో వారంతా చైతన్యంతో నన్ను నా యొక్క నిబద్ధతను, మా కుటుంబం యొక్క సేవా భావాన్ని చూసి ముత్యంపేట గ్రామ ప్రజలు నాకు ఐదు సంవత్సరాల సర్పంచి పదవిని పూలల్లో పెట్టి కట్టబెట్టడం జరిగింది, వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని మా కుటుంబం ఎప్పుడూ గ్రామానికి సేవ చేస్తోంది , ఈరోజు సర్పంచ్ పదవి ఉండొచ్చు రేపు ఉండకపోవచ్చు కానీ మేము ఎల్లప్పుడూ గ్రామానికి రుణపడి ఉంటాం గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని కలిగించిన ప్రజలందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**- అదేవిధంగా గ్రామంలోని ప్రధాన సమస్యలు..**

నీటి సమస్య డ్రైనేజ్ సమస్య విద్యుత్ సమస్య ప్రధాన సమస్యలను నేను ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని క్లియర్ చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# రెండోవ విడిత పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమం నిషేధం

**సూర్య మోపాల్**

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడిత పోలంగ్ సందర్భంగా, నిజామాబాదు జిల్లాలోని మోపాల్, దర్పల్లి, ఇందాల్వయి, మాక్లూర్, నిజామాబాదు, సిరికొండ జక్రాన్ పల్లి, మండలాల్లో ఈ నెల 12వ తేది శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, 44 గంటల సైలెన్స్ పిరియడ్ సమయంలో బహిరంగ ప్రచారం చేయారాదని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, తెలిపారు. ఈ సమయంలో మద్యం షాపులు, కల్లు, దుకాణానాలను మూసివేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్టి, ఎంసిసి బృందలు, పోలిష్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కట్టుదిట్ట మైన నిఘా కొనసాగించాలని సూచించారు.

# గ్రామ సమస్యలపై ముందు నిలవండి

(మొదటి పేజి తరువాయి)

జరిగిన సన్మాన కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులను పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గ్రామస్థులు మీపై ఉంచిన విశ్వాసం ఎంతో గొప్పది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టి, పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలనే రాష్ట్ర అభివృద్ధికి పునాది," అని అన్నారు. నూతన సర్పంచులు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, శుభ్రమైన పాలన, పారదర్శకత, గ్రామ అవసరాల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

(మొదటి పేజి తరువాయి)

మా అభ్యర్థులు చక్కటి మార్పు తీసుకురాగలరు. గ్రామ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్న ఈ సమయంలో మా అభ్యర్థులను గెలిపించి గ్రామాలను ముందుకు తీసుకెళ్లాలని మనవి చేస్తున్నాను" అని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు ఇల్లేందుల ప్రభాకర్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, బిజెపి కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎర్రోళ్ల సాయిలు ప్రచారం వేగం.

**సూర్య బాన్సువాడ రూరల్.**

బాన్సువాడ మండలం బోర్లం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎర్రోళ్ల సాయిలు (గడ్డి) శుక్రవారం గ్రామంలో ప్రతి ఒక్కరిని కలుసుకుంటూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి గడపగడపకు ప్రచారం నిర్వహించిన ఆయన, లేడీ పర్స్ గుర్తుకు మద్దతు తెలుపాలని గ్రామస్థులను అభ్యర్థించారు. ఓటర్ల ఆశీస్సులతో గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సంప్రదాయాలకు, అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తామని నాయకులు గ్రామ ప్రజలకు భరోసానిచ్చారు. సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల సాయిలు ని గెలిపించి లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్థులను కోరారు.

# భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో రామాయంపేట కు చెందిన వ్యక్తి చిన్న మల్లారెడ్డి లో నివాసం ఉంటున్న ఇబ్రహీం(35) భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది గుర్తు తెలియని పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఉదయం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఉండే ఇబ్రహీం తండ్రి గోరెమియా, వయస్సు 35 సం శుక్రవారం ఉదయం గుర్తు తెలియని పురుగుల మందు త్రాగగా, చికిత్స పొందుతూ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నందు మరణించినాడు. ఈ విషయం పై అతని తల్లి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించటం జరిగిందని కామారెడ్డి రూరల్ పోలీసులు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అన్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తోటే అభివృద్ధి సాధ్యమని, మండల కేంద్ర 14వ వార్డు సభ్యుడు పెద్దబచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండల కేంద్ర సర్పంచిగా గెలుపొందిన బాల్యాల రేఖ సుదర్శన్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ సుదర్శన్ మాట్లా డుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో నెరవేరుస్తానని వార్డు సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దప్పు రవి, పొట్టిగిని శంకర్, షామర్తి భాను నాయకులు కాలనీవాసులు ఉన్నారు.

# పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## -పీ.ఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 17న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులు సందర్శించిన సందర్భంగా కలెక్టర్ పీ.ఓలకు కీలక సూచనలు చేశారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం



మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని అన్నారు. పి.ఓలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలని సూచించారు. సమయ పాలన పక్కాగా పాటించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు స్లిప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 18 రకాల ఐడి కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు తీసుకురావచ్చని తెలిపారు. ఈ విషయమై విస్తృత స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్.ఓ కు మినహా మిగతా ఎవరికి కూడా పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అంధులు ఓటు వేసే సందర్భంగా పీఓ, ఓపీఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటింగ్ కంపార్ట్మెంట్ లోనికి వెళ్ల కూడదని, సహాయకులుగా వచ్చిన వారికి కుడి చేతి మధ్య వేలుకు సిరా చుక్క వేయాలన్నారు. రిపోలింగ్ కు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తయ్యేలా జాగ్రత్తగా ఎన్నికలు జరపాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ తరగతులలో ఆర్.ఓలు, స్థానిక అధికారులు, పీ.ఓలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలలో కాంగ్రెస్ హావ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ హవ కొనసాగింది. కామారెడ్డి జిల్లాలోని మొదటి విడుదల కామారెడ్డి మాచారెడ్డి పాల్వంచ భిక్కనూర్ బిబిపేట్ రాజంపేట దోమకొండ సదాశివ్ నగర్ తాడ్వాయి రామారెడ్డి మండలాలలో167 సర్పంచ్ స్థానాలకు గాను ఇందులో 10 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం కాగా మిగతా 157 సర్పంచ్ స్థానాలకు పోటీ జరిగింది. గురువారం జరిగిన మొదటి విద్య విడత ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిపత్యాన్ని నిలుపుకుంది. రెండవ స్థానంలో టిఆర్ఎస్ పరిమితమైంది బిజెపి మూడవ స్థానంలో మిగతా స్థానాలలోస్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. హెూరాహెూరీగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పై చేయిగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీకి 79 రాగా టిఆర్ఎస్ కు 45 బిజెపికి 21 స్వతంత్ర అభ్యర్థులు 22 మంది సర్పంచ్ స్థానాలకు ఎన్నికైయ్యారు.

## ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన సీనియర్ నాయకుడు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర సర్పంచ్ ఎన్నికల్లో తనపై నమ్మకంతో ఓట్లు వేసిన వారందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం చెప్పాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనని, తనతో పాటు తన సతీమణి షబానా బేగంను ఆదరించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన భార్యతో పాటు పోటీ చేసిన మరో ఎనిమిది మంది అభ్యర్థులు పట్టణ అభివృద్ధికి కలిసికట్టుగా పార్టీలకతీతంగా కృషి చేసుకోవాలన్నారు. తన భార్యకు 458 మంది నమ్మకంతో ఓటు వేశారని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ అభివృద్ధి కోసం సర్పంచ్ గా ఎన్నికైన రేఖ సుదర్శన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మకంతో సర్పంచుగా ఎన్నుకున్నందుకు వారి ఆశలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, పట్టణ అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అలాగే నూతన పాలకవర్గ సభ్యులు కలిసికట్టుగా పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## ప్రజాసేవలో "బండి ప్రవీణ్ "

### -అధిక మెజారిటతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

**సూర్య కామారెడ్డి టౌన్.**



రామారెడ్డి సర్పంచ్ గా ఎన్నికైన శుభ సందర్భంగా గౌరవనీయులు MLA మదన్ మోహన్ అన్న గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని నూతనంగా ఎన్నుకోబడ్డ బండి ప్రవీణ్ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా రామారెడ్డి ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను అధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రజాసేవకు నా జీవితమే అంకితంగా ఈ విజయం ప్రజలకే అంకితం గా తెలియజేస్తూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామాన్ని మరింత అభివృ ద్ధి తీసుకెళ్లి మండలము అయిన తర్వాత గ్రామ అభవృద్ధి కుంటు పడ్డది ఇప్పుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న సహకారంతో గ్రామానికి అధికార నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.

## నిలిచిపోయిన నిధులు రాగానే గ్రామాల అభివృద్ధి

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలో గ్రామాలకు రావలసినటువంటి నిధులు లోకల్ బాడీ ఎలక్షన్లో జరగనందున కేంద్రం నుండి 3000 కోట్లు రాష్ట్రం నుండి 3000 కోట్ల రూపాయలు సుమారు 6000 కోట్ల రూపాయలు గ్రామాల అభివృద్ధికి రావాల్సి ఉంది, ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలు జరిగినందున కేంద్రం నుండి రాష్ట్రం నుండి నిధులు రాగానే గ్రామాలకు అత్యవసరమైనటువంటి పనులను ప్రజలకు ఉపయోగపడే పనులను శరవేగంగా అభివృద్ధి చెందుతాయని నిధులు రాగానే గ్రామాలకు అభివృద్ధి చేపడుతామని పత్రికా విలేకరుల సమావేశంలో శుక్రవారం రోజున ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు తెలియజేయడం జరిగింది.



## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎంపీడీవో కు ఫిర్యాదు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య పై శుక్రవారం గ్రామస్తులు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో లింగంపల్లి కలాన్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య భార్య సిద్దిగారి సుజాత పోటీ చేస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు. భార్య తరఫున ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్నాడని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అంజయ్య పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ లోకి చేరిక

**సూర్య కామారెడ్డి టౌన్**



శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో ఇస్రోజివాడి గ్రామానికి చెందిన మదని నవీన్ కుమార్ ఇటీవలే 9వ వార్డ్ నెంబర్ నూతనంగా ఎన్నుకోబడ్డ నవీన్ కుమార్ బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి చూసి నేను పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,గౌరీ నవీన్ కుమార్ ఇస్రోజివాడి గ్రామ వార్డు మెంబర్లు, ప్రణీత్,మహిపాల్, విట్టల్ రావు,యాసీన్, మక్బూల్, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో నాసా కిట్ల పంపిణీ

**సూర్య ఇందూర్**




నిజామాబాదు పట్టణ కేంద్రంలోని వినాయక నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం నాసా కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్. జి. సాయి ప్రసాద్ పాల్గొని అంతరిక్ష పరిశోదన, ఆధునిక సాంకేతిక పురోగతుల గురించి విద్యార్థులకు తెలియజేయడానికి రూపొందించిన ఈ కార్యక్రమాన్ని నాసా ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో ఏ. జి. యమ్. మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి.హెచ్. లత గౌడ్, డీన్ సుంకరి రాజ్ కుమార్, నాసా ఇంచార్జ్ మోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

**సూర్య రాజంపేట**



కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలంలో రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన దుబ్బాని శ్రీకాంత్ ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఇమ్రాన్ శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు.. రాజంపేట మండలం మున్నూరు కాపు సంఘం తోపాటు మేకల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కలిసి సర్పంచ్ దుబ్బాని శ్రీకాంత్ ఉపసర్పంచ్ ఇమ్రాన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి బొకే అందజేసి సీట్లను పంచారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులతోపాటు గొల్ల కురుమ సంఘం నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అబార్షన్లు చేయరాదు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విద్య**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా స్థాయి ఎం టి పి సమీక్షా సమావేశం – కామారెడ్డిఈ రోజు కామారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో, గౌరవ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విద్య మేడం గారి అధ్యక్షతన, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమీమ్ మేడం గారి ఆధ్వర్యంలో ఎంటీపీ మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ పై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో జిల్లా పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఎంటీపీ అమలు, నిబంధనలు, అనుమతులపై విస్తృతంగా చర్చించి, అవసరమైన సూచనలు/ఆదేశాలు జారీ



చేయడం జరిగింది.

జిల్లా కార్యాలయం నుండి ప్రత్యేక అనుమతి లేకుండా ఏ ప్రైవేట్ ఆసుపత్రి కూడా ఎంటీపీ ప్రక్రియను నిర్వహించరాదు. అనుమతి లేకుండా ఎంటీపీ లు నిర్వహించినట్లయితే, సంబంధిత ఆసుపత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఆసుపత్రిని మూసివేయడం జరుగుతుందని తెలియజేశారు.కావున కామారెడ్డి జిల్లాలోని ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం, ఎంటీపీ ల నిర్వహణకు ముందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి పొందవలసినదిగా ఆదేశించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తో పాటు ఎంపీపీ ప్రతినిధులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శివాయిపల్లి సర్పంచ్‌గా భక్కి సంధ్య ఘన విజయం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు గురువారం తెరపడింది. గ్రామ ప్రజలు బీజేపీ బలపరిచిన అభ్యర్థి భక్కి సంధ్యకు ఏకగ్రీవ మద్దతు పలుకుతూ అత్యధిక ఓట్ల తేడాతో సర్పంచ్ పీఠాన్ని అందించారు. గత ఎన్నికల్లో ఉపసర్పంచ్‌గా పనిచేసిన భక్కి సంధ్య గ్రామ అభివృద్ధి కోసం అనేక సేవలు అందించారు. ప్రజల సమస్యలను విన్నవిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసిన ఆమెను గ్రామస్తులు గుర్తించి ఈసారి సర్పంచ్‌గా ఎదగడానికి గొప్ప అవకాశాన్ని కల్పించారు.గ్రామంలో రహదారుల మరమ్మతులు, ప్రజావసరాలపై దృష్టి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వంటి సేవలు ఆమెకు ప్రజల మన్ననలు తెచ్చాయి. ఫలితాలు వెలువడగానే శివాయిపల్లి గ్రామంలో సంబరాలు ప్రారంభమయ్యాయి. గ్రామ యువత, మహిళలు, బీజేపీ నాయకులు సంధ్య విజయం సందర్భంగా బాణసంచాలు పేల్చి ఆనందం పంచుకున్నారు. విజయంపై స్పందించిన భక్కి సంధ్య, "ఈ విజయం నా వ్యక్తిగతది కాదు. ఇది మా గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీక. శివాయిపల్లిని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు సంపూర్ణ కృషి చేస్తాను" అని తెలిపారు.

## వైద్య అధికారులు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విద్య**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఈనెల 18న డిసెంబర్ నుండి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎల్సిడిసి డ్రైవ్ 14 రోజుల పాటు జాతీయ కుష్టి వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఈ సర్వే ఉద్యమం కు వైద్య సిబ్బంది విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విద్య సూచించారు. శుక్రవారం రోజున కామారెడ్డి ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేక సమావేశంలో ఎల్సిడిసి పై జిల్లాస్థాయి సన్నాహక సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఈనెల 18 నుండి 31 వరకు ప్రతిరోజు ఉదయం తమకు కేటాయించిన ఇళ్లను సందర్శించి కుష్టి వ్యాధి అనుమానితులను గుర్తించనున్నట్లు ఆమె తెలిపారు. చర్మం పైన ఎర్రని గోధుమ రంగు , పాలిపోయిన తిమ్మిరి మచ్చలు మొద్దు వారిన మచ్చలు ఇలాంటి లక్షణాలు ఉన్నవారు అంత మా ఇంటికి వచ్చే ఆశా కార్యకర్తలకు చూపించుకోవాలని కోరారు ఆశా కార్యకర్తలు సైతం ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులను తప్పనిసరిగా పరిశీలించాలి సంబంధిత సూపర్వైజర్లు పైద్యాధికారులు సర్వేను పర్యవేక్షిం చాలని ఆదేశించారు సమావేశంలో జిల్లా కుష్టి వ్యాధి నివారణ అధికారి పిడి డాక్టర్ ప్రదీప్ కుమార్ డిప్యూటీ డిఎంహెచ్వో ఎల్లారెడ్డి డాక్టర్ నర్సింగ్ ఇంచార్జ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రోహిత్ కుమార్ డిప్యూటీ పీఎంఓ ఈ జీవన్ పీహెచ్సీ మెడికల్ అధికారులు హెల్త్ క్యాంప్ రిపోర్టింగ్ అధికారులు లేప్రాసి నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల విజయోత్సవాల ర్యాలీలు

**సూర్య రెంజల్**



మండలంలోని 16 గ్రామపంచాయతీ లో హోరాహోరీగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ప్రత్యర్థుల పైన మెజార్టీలతో గెలుపొందారు. కిసాన్ తండాలో మాలవత్ విజయ్, మౌలాలి తండాలో రాథోడ్ అశోక్, వీరన్న గుట్ట తండాలో జాదవ్ సుమలత, అంబేద్కర్ నగర్లో వాగ్మారే మాధవ్, బాగేపల్లి లో ఆవుల సవిత, బోర్గం లో జ్యోతి కార్తీక్, కల్యాపూర్లో రెమ్మ భానుచందర్, కందకుర్తిలో గియాసోద్దీన్, కూనేపల్లిలో వీరవోయిని మల్లేష్, సాటాపూర్ లో లచ్చ వార్ సుహాసిని, తాడిబిలోలి లో తెలంగాణ శంకర్, దుపల్లిలో ధనూరి నరసవ్వ, వీరన్న గుట్టలో ఎత్తరి మాధవి, పేపర్ మిల్లులో అత్తర్ మొహీనుద్దిన్, నీలా లో క్యాతం యోగేష్, రెంజల్ లో తిరుపతి లలిత లు సర్పంచ్ ఎన్నికలలో బల్లలో గెలుపొందారు. అనంతరం ఎన్నికల అధికారుల చేతులమీదుగా పత్రాలను అందుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేపట్టారు. గెలుపొందిన సర్పంచులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్నులతో కలిసి విజయోత్సవ ర్యాలీలను గ్రామాలలోని ప్రధాన వీధుల గుండా చేపట్టారు. సాటాపూర్ సర్పంచ్ లచ్చ వార్ సుహాసిని విజయోత్సవ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జావిద్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెండవ విడత పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రెండవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. ఈ ప్రక్రియలో నోడల్ అధికారి పవన్ కుమార్, జిల్లా పంచాయతీ కార్యాలయం ఏ.ఓ రాజబాబు పాల్గొన్నారు.

## ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**సూర్య ఎల్లారెడ్డి**



2వ విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇతర మండలాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారం నాడు ముగిసింది. చివరి రోజు సాయంత్రం వరకు 30 మంది ఉద్యోగులు ఓటు వేసినట్లు ఎంపీడీఓ తహేర బేగం తెలిపారు. మూడు రోజులపాటు కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో మొత్తం 58 మంది సర్వీస్ ఉద్యోగులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

## పాత కక్షలతో ఒక వ్యక్తి పై దాడి

**సూర్య రెంజల్**

మండలంలోని ఓ గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని కళ్యాపూర్ గ్రామానికి చెందిన కాలేరు సాయిలు అనే వ్యక్తిపై వ్యక్తిగత మరియు పాత కక్షలను దృష్టిలో పెట్టుకోని గ్రామానికి చెందిన ఉష కోయిల కుమార్,ఉష కోయిల గణేష్, ఉష కోయిల లక్ష్మణ్, ఉష కోయిల రఘు అనే వ్యక్తులు సాయిలు పై మెయిన్ రోడ్ దగ్గర గల శ్రీరామ హార్డ్వేర్ షాపు దగ్గర, ఇనుప రాడ్లతో వ్యక్తి తలపై దాడి చేయగా, అతని కాపాడడానికి పోయిన సంజీవ్ అనే వ్యక్తికి కాళ్లకు దెబ్బలు తగిలిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్లకు సన్మానం

**సూర్య రాజంపేట**



మొదటి విడుదల భాగంగా ఎన్నికైన రాజంపేట మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ ల ను శుక్రవారం మున్నూరు కాపు మేకల సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువాతో సత్కరించారు. గ్రామానికి సుపరిపాలన అందించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు మ్యాకల లింబాద్రి సభ్యులు పటేల్ సాయిబాబా మ్యాకల రాజులు మ్యాకల రాంలు మ్యాకలగణేష్ తౌనిగండ్ల బాలయ్య మ్యాకలనరేష్ మ్యాకలనవీన్ తౌనిగండ్ల శంకర్ మ్యాకల నవీన్లు పాల్గొన్నారు

## సత్పురుషులకు మహారాజులకు ఆహ్వానం

**సూర్య వేల్పూర్**



ఈనెల 15వ తేదీన గోదావరి నది పరిక్రమణ ప్రదక్షణ కార్యక్రమానికి వెళ్తున్న మహారాజులు ఇందులో భాగంగా సత్పురుషులు మహారాజులు అంక్సాపూరూ లోని శ్రీ బ్రహ్మదీనా విట్టల్ మహారాజ్ క్షేత్ర నీ కి వస్తున్నట్లు శ్రీ క్షేత్ర దత్తాశ్రమం అంక్సాపూర్ జగతి మహారాజ్ తెలిపారు. మహారాజ్ రాజేంద్ర దాస్, భాగేశ్వర్ దాం, సర్కార్ మౌడీ, బాబా సద్గురు, శివ లింగ్, నందిపేట పలుగుట్ట మహారాజ్ కేదారనంద స్వామి మరో 400 మంది స్వాములు, మహాత్ములు, పీఠాధిపతులు, యోగులు, సత్పురుషులు అంక్సాపురం గ్రామానికి విచ్చేస్తున్నట్టుగా తెలిపారు. వీరికి ఘన స్వాగతం పలుకుతూ వారి ఆశీర్వచనాలు తీసుకోనున్నట్లుగా ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

## ఇసుక ధర తగ్గించడానికి ప్రభుత్వానికి వినతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని వాగు పరివహాక ప్రాంతాల్లో పడగల్ అంక్సాపూర్ లక్కోరా పోచంపల్లి అమీనాపూర్ గ్రామాలలో ప్రజలు ఇప్పటివరకు ఇసుక దోపిడీ గుర్రైనట్టు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి తెలిపారు. ఇసుక ధర 6000 ఉందని తెలిపారు. ఇసుక లభ్యంగాని ఈ గ్రామాలలో ఎన్నికల తర్వాత రేటును 3 వేలకు తగ్గించుటకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిగినట్టు ఆయన తెలిపారు. గృహనిర్మాణ వ్యక్తులు ఎవరు కూడా నష్టపోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వంతో మాట్లాడినట్లు తెలిపారు.

## ఎత్తోండ క్యాంప్ గ్రామంలో స్వతంత్ర సర్పంచి అభ్యర్థి ఘన విజయం

**సూర్య బోధన్**



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తోండ క్యాంప్ గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన గైని వీరమణి, భర్త గైని అర్జున్‌ని ప్రశంసిస్తూ బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నారై శశాంక్ మాట్లాడుతూ రాబోవు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎలక్షన్లలో బీజేపీ కార్యకర్తలకు అండగా ఉండి కార్యకర్తలను అన్ని స్థానాలలో పోటీ చేపించి నాయకులుగా గెలిపిస్తామని చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి

## - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. కేంద్రం నుంచి 3000 కోట్ల రూపాయలు రాష్ట్రం నుంచి 3000 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు అత్యధిక స్థానాలు గెలిచిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా చౌక్ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీని నిర్వహించామన్నారు ర్యాలీలో షబ్బీర్ అలీ పాల్గొని గెలిచిన సర్పంచ్లకు అభినందనలు తెలిపారు అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడారు. సగానికి పైగా కాంగ్రెస్ మద్దతుదారుల గెలిచారని నియోజకవర్గంలో ఒక వంద రెండు పంచాయతీల్లో 58 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పద్ధతుల గెలుపొందారని 26 మంది టిఆర్ఎస్ మద్దతుదారులు 12 మంది బీజేపీ మద్దతుదారులు ఐదు స్వతంత్ర అభ్యర్థులు



గెలుపొందారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చిందని అభివృద్ధి పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే నని ప్రజలు నమ్మి ఓటేసినందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు ప్రజలంతా కాంగ్రెస్ వైపేనని మరోసారి నిరూపించారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ స్వగ్రామంలో కూడా 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ మద్దతు దారుడు విజయం సాధించారని తెలిపారు అక్కడి ప్రజలు గంప గోవర్ధన్ నాయకత్వాన్ని కాదనుకుని కాంగ్రెస్ మద్దతుదారుడికి ఓటేశారని తెలిపారు కొన్నిచోట్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు కూడా గెలిచిన వాళ్ళు తమ వారే నని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు సర్పంచ్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి రెఫరిఫరెండామని చెప్పిన కేటీఆర్ చెప్పిన కేటీఆర్ చెప్పిన కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో 45కు సర్పంచ్ స్థానాలలో 2300లకు పైగా స్థానాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలిచారని తెలిపారు గెలిచిన సర్పంచ్ అభ్యర్థులపై అనేక బాధ్యతలు ఉన్నాయని ఆయన అన్నారు. గ్రామాలలో వారు ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తామని పార్టీలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలను సమస్యలను పరిష్కరిస్తామన్నారు ఇతర పార్టీల మద్దతుతో గెలిచిన అభ్యర్థులను బలవంతంగా తమ పార్టీలోకి తీసుకోబోమని వారే స్వచ్ఛందంగా వస్తే వద్దనేది లేదని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు టి పి సి సి ప్రధాన కార్యదర్శి బద్దమైన రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నిమా మోహన్ రెడ్డి గోనె శ్రీనివాస్ పాత శివ కృష్ణమూర్తి లక్కపతనీ గంగాధర్ ఐరనీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత పోలింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన

# జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో రెండో విడత లో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా ఆయా మండలాలలో పోలింగ్ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పోలింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ , సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి ఈ నెల 14 వ తేదీ పోలింగ్ సందర్భంగా అధికారులు తప్పిదాలకు తావులేకుండా పూర్తిస్థాయి ముందస్తు ప్రణాళికలతో పనిచేయాలని అన్నారు. పోలింగ్ పోలింగ్ సమయం: ఉదయం 7 గం.మధ్యాహ్నం 1 గం.బ్యాలెట్ బాక్సులు, పేపర్లు, సీలింగ్ మెటీరియల్ ముందుగానే సిద్ధం చేయాలి.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద అభ్యర్థుల వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలి. శాంతియుత వాతావరణం కోసం పర్యవేక్షణ బలోపేతం చేయాలి.ఓటరు గుర్తింపు కార్డులు EPICతో పాటు మొత్తం 18 రకాల గుర్తింపు కార్డులు ఓటు కోసం అంగీకరించబడతాయి. టెండర్ ఓట్లు అసలైన ఓటర్ కు బదులుగా మరెవరో ఓటు వేసినట్లు తేలితే టెండర్ ఓటు విధించాలి.టెండర్ ఓట్లు 0.1% కంటే ఎక్కువ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఓట్ల లెక్కింపు



లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం. ముందు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, అనంతరం వార్డు & సర్పంచ్ బ్యాలెట్ల కౌంటింగ్. ఫలితాల అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు ఫారమ్ 29 ధృవపత్రాలు జారీ చేయాలి ఉపసర్పంచ్ ఎన్నికలు కౌంటింగ్ పూర్తికాగానే నిర్వహించాలి. సర్పంచ్ తో పాటు 50% సభ్యులు హాజరవ్వాలి. ఈ సందర్భంగా రాబోయే రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ కు సంబంధించిన ఎన్నికల సామాగ్రి ముందుగానే పూర్తిగా సిద్ధం చేయాలని,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి అల్పాహారం, టీ, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం వంటి వసతులను సమృద్ధిగా ఏర్పాటు చేయాలి.శీతాకాలం దృష్ట్యా సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఎన్నికల సామగ్రి సిద్ధంగా ఉందో లేదో ముందుగా మరొక సారి చెక్ చేసుకోవాలని, పోలింగ్ ప్రారంభానికి ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని పోలింగ్ శాతాన్ని ఉదయం 9 గంటలకు, 11 గంటలకు, మధ్యాహ్నం 1 గంటకు, చివరగా ఫైనల్ రిపోర్టును వెంటనే పంపేలా ప్రత్యేక సిబ్బందిని నియమించి అప్రమత్తంగా ఉండేలా చూడాలని, పోలింగ్ కార్యకలాపాలకు ముందుగా సవ్యమైన ప్రణాళిక రూపొంచుకోవాలని పోలింగ్ అనంతరం సిబ్బందిని వారి గమ్యస్థానాలకు సురక్షితంగా తరలించేందుకు తగిన RTC/ప్రైవేట్ బస్సులు ముందుగానే కేటాయించాలని ఎన్నికల అనంతరం అన్ని బ్యాలెట్ బాక్సులు, కవర్లు, సంబంధించిన సామగ్రిని మండల స్థాయిలో సమర్పించాలని మరొకసారి ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు ఎన్నికల నియమావళి ననుసరించి ఎక్కడా కూడా పొరపాట్లు దొర్లకుండా సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమోహాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి, బాన్సువాడ ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, తదితరులు పాల్గొన్నారు.

# 2,3విడతల ర్యాండమైజేషన్ పూర్తి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రెండవ విడత లో మూడవ ర్యాండమైజేషన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షం లో పూర్తి రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మూడవ ర్యాండమైజేషన్ కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షం లో నిర్వహించారు .ఈ సందర్భంగా



రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఎల్లారెడ్డి నియోజక వర్గం లోని నాలుగు మండలాలు లింగం పేట, నాగిరెడ్డి పేట, గాంధారి, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గంలోని మహ్మద్ నగర్, నిజాం సాగర్, పిట్లం 3 మండలాలు మొత్తం 7 మండలాల్లో పోలింగ్ సిబ్బంది య్నెక్క మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జనరల్ అబ్సర్వర్ సమక్షం లో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్ ,CPO, రఘునందన్ , SO శివకుమార్ , జిల్లా పంచాయతీ అధికారి ,కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### -ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావు

**సూర్య,లింగంపేట్**



రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం అయన లింగంపేట్ మండల కేంద్రంలో గల్లి గల్లి లో పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగంపేట్ మండలాన్ని దృష్టిలో ఉంచుకొని ఐదువేల ఓటర్లు ఉన్నందున ఎలాంటి గొడువలకు తావివ్వకుండా ప్రజలకు భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజిరెడ్డి, స్థానిక ఎస్సై దీపక్ కుమార్,టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండే దేవునిపల్లి మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం

### - తేదీ 13 నుండి 17వ తేదీ వరకు మల్లన్న జాతర సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవుని పల్లి లో అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరము మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సుమారు ఐదు రోజులపాటు ఘనంగా భక్తుల మధ్య గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు అగ్నిగుండాలు ,కళ్యాణము అన్నదానము, ప్రత్యేకంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు, జాతర మహోత్సవము మరియు కళాకారులచే ప్రత్యేకంగా ఆటపాటలు నిర్వహిస్తారు, రోజువారీగా జరుపబడునని గ్రామాభివృద్ధి కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

## గురుకుల పాఠశాలలో సీట్ల కోసం అప్లయ్ చేసుకోవాలి

### - గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బబ్లు

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల ఆధ్వర్యంలో టీజీఎస్టబ్ల్యూఆర్ ఈఐఎస్, టీజీటీఐఎ స్, ఎంజెపిటిబిసిడబ్ల్యూ ఆర్ ఈఐఎస్, టిజిఆర్ ఐఎస్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకూ ప్రవేశాల కోసం 2026-27 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బబ్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు కూడా అభివృద్ధి చెందిన వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను పొందేందుకు గురుకుల పాఠశాలలను విజయవం తంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థుల లోపల ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం ఈ పాఠశాలల ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 22, 2026. పరీక్ష సమయం ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఉంటుంది. డిసెంబర్ 11, 2025 నుండి జనవరి 21, 2026 వరకు ఆన్లైన్ లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక మొబైల్ నంబర్ ద్వారా ఒక్క దరఖాస్తు మాత్రమే సమర్పించాలి. అభ్యర్థి స్థానంలో ఇతరుల ఫోటోలను అప్లోడ్ చేసి దరఖాస్తు చేసుకున్నట్లు తేలితే IPC 1860 సెక్షన్ 416 ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. విద్యార్థుల ఎంపికలో పాత జిల్లా ఒక యూనిట్ గా పరిగణిస్తారు. రాష్ట్రంలోని ఏ సేవా గురుకుల పాఠశాలకు ప్రవేశం కోరుకునే విద్యార్థుల తల్లిదండ్రులు నిర్ణీత తేదీల్లో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎల్లారెడ్డి డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ నర్సింగ్ చౌహాన్ సందర్శించారని వైద్యాధికారి హిమబిందు తెలిపారు.వైద్య సిబ్బంది పని తీరుపై ఆరా తీశారని ఆపరేషన్ థియేటర్,లేబర్ రూమ్, స్టోర్ రూమ్,పలు రికార్డులను పరిశీలించారన్నారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వీరి వెంట డివిజన్ సిహెచ్ఓ ఠాగూర్,స్టాఫ్ నర్స్ ప్రతిభ,వైద్య సిబ్బంది ఉన్నారు.

# కామారెడ్డి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులపై రైల్వే మంత్రికి వినతి

**- కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని కామారెడ్డి రైల్వేస్టేషన్ ఓరియంటల్ స్కూల్ నుండి పాత బస్టాండ్ వరకు సర్క్యులేటింగ్ ఏరియా పెంచుతూ అలాగే రైల్వే పోలీస్ స్టేషన్ ఎలక్ట్రికల్ సిగ్నల్ ఆఫీస్ కనస్ట్రక్షన్ ఆఫీస్ రైల్వే క్వార్టర్ లు షిఫ్టింగ్ చేసి రైల్వేస్టేషన్ ముఖ భాగం పెంచాలని కోరారు. ప్రియ టాకీస్ రోడ్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా ఇందిరా చౌక్ వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనుల కొరకు స్థల పరిశీలన వికాస్ నగర్ నుండి రైల్వే ట్రాక్ పైనుండి ఇస్లాంపూర్ కు స్నేహపురి నుండి రైల్వే ట్రాక్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు పాతరాజంపేట దగ్గర్ రోడ్ ఓవర్ బ్రిడ్జి ల కొరకు ఆర్వోబీ ప్రాథమిక స్థల పరిశీలన చేసిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు కామారెడ్డి జిల్లా కేంద్రంలో మూడు రోడ్ ఓవర్ బ్రిడ్జి లు ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మొన్న శుక్రవారం లికేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిలి కలిసి విన్నవించడం జరిగింది. నిర్మాణ పనుల స్థల పరిశీలన కొరకు ఈ రోజు దక్షిణ మధ్య రైల్వే అధికారులు సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ ఇంజనీర్ కనస్ట్రక్షన్ అమిత్ అగర్వాల్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ నవశ్రీ, సీనియర్ డెన్ కనస్ట్రక్షన్ శ్రీ దుర్గాప్రసాద్, డెన్ నార్త్ కనస్ట్రక్షన్ శశాంత్ నాందేవ్, అడెన్ నిజామాబాద్ శంభు దయాల్ మీనా అక్సెన్ కనస్ట్రక్షన్ నిజామాబాద్ ధర్మారావు కామారెడ్డి రైల్వే స్టేషన్ కి రావడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పెరిగిన రద్దీ దృష్టిలో పెట్టుకొని వాసవి స్కూల్ వద్ద, వికాస్ నగర్ కాలని వద్ద, పాత రాజంపేట వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం మరియు ప్రియ థియేటర్ రోడ్డులో ఫుట్ ఓవర్ బ్రిడ్జి అవశ్యకత గురించి, సాధ్యా సాధ్యాల గురించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గారికి వివరించడం జరిగిందని, రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని సాధ్యమంత తొందరగా పనులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారని, ఈ బ్రిడ్జిల నిర్మాణం జరిగితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాదం (భిక్షా)

**-టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు కామారెడ్డి పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ అధ్యక్షులు, నసికంటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్, పట్నం రమేష్, అన్నప్రసాద సేవ సమితి అధ్యక్షులు రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ పంపరి లక్ష్మణ్, కూర శ్రీనివాస్, యాద అంజయ్య, నీల రాజు, మోత్కూరు శ్రీనివాస్, ఓంకార్,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, మామిళ్ల అంజయ్య,తాజా మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,ఉర్తుండ రవి,మామిళ్ళ రమేష్, నరసొల్ల మహేష్, పాల్గొన్నారు.

# నిజామాబాదు డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత ఎన్నికలు నిజామాబాదు డివిజన్ పరిదిలో జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య k డిచిపల్లి సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా నిజామాబాదు డివిజన్ పరిధిలో గల సమస్యత్మకమైన మరియు అతిసమస్యత్మకమైన టువంటి పోలింగ్ స్టేషనులి గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు (VPO)ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**- డిఎస్పి సుంకరి శ్రీనివాసరావు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలో జరగనున్న సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎల్లారెడ్డి డిఎస్పి సుంకరి శ్రీనివాసరావు కోరారు. సోమవారం కళ్యాణి గ్రామంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి సుంకర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు రాత్రి 8 గంటలకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల నిర్వహణలో నిబంధనలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి, సుంకరి శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు స్థానిక పోలీసులు, ఎన్నికల సిబ్బందికి ప్రజలు సంపూర్ణ సహకారం ఇవ్వాలని అభ్యర్థించారు. మండలంలో పరిస్థితులు చక్కబెట్టేందుకు ముందస్తు చర్యలలో భాగంగా సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి కొంతమందిని మందిని బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో రూ. 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పూచీకత్తు నగదు విధించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రజలను డబ్బు, మద్యం, ఇతర బహుమతులతో ప్రభావితం చేసే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. బరిలో నిలబడేది మన సొంత గ్రామ ప్రజలే, అందుకే ఎవరూ వ్యక్తిగత విమర్శలు చేయకుండా పరస్పర గౌరవంతో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ డి రాజారెడ్డి, స్థానిక ఎస్సై బొజ్జా మహేష్ , స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారి మనసులోని కోరిక సర్పంచ్ గెలుపుతో నెరవేరిన ప్రార్థన సూరజ్



**26 సూర్య రాజంపేట**

రాజంపేట గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయ ఉత్కంఠల మధ్య ఒక చిన్నారి మనసు లో ని అమాయక కోరిక అందరినీ ఆకట్టుకుంది. పెద్దలు యుద్ధ రంగంలో ఉన్నట్టుగా ఎన్నికల్లో తలపడుతుంటారు. గెలుపు–ఓటములు సహజమే. కానీ ఈ ఎన్నికల్లో ఒక చిన్నారి మాత్రం గ్రామానికి మంచిచేసే వ్యక్తే గెలవాలి గెలిస్తే బాగుంటుందని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు. అతని కోరిక ఒకరిపైనే – దుబ్బాని శ్రీకాంత్. ఇంటింటి ప్రచారంతో, సాధారణ గ్రామస్థుల సమస్యలు విని పరిష్కారాలు చెప్పిన శ్రీకాంత్‌పై ఆ చిన్నారి చిన్నప్పటి నుంచే అభిమానంతో ఉన్నాడు. తన గ్రామానికి మంచి చేయగల నాయకుడు ఇతడేనని అతనికి తెలిసినట్టుంది. ఎన్నికల రోజు దేవాలయంలో చిన్నారి చేతులెత్తి భగవంతుణ్ణి ప్రార్థించడం గ్రామస్థుల కళ్లముందే జరిగింది. "మా సర్పం చ్‌గా శ్రీకాంత్ గెలవాలి మా గ్రామం అభివృద్ధి చెందాలి" – ఇది చిన్నారి మనసు. ప్రార్థనలు ఫలించాయి. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ దుబ్బాని శ్రీకాంత్ సర్పంచ్‌గా ఘనవిజయం సాధించాడు. ఫలితాలు తెలిసిన వెంటనే చిన్నారి తండ్రితో కలిసి శ్రీకాంత్ ను కలు సు కోవ డానికి వెళ్లాడు. గెలుపు పువ్వులా నవ్వుతున్న శ్రీకాంత్‌ను చూసి చిన్నారి ఆనందం తో పొంగిపో యాడు. అతడి చిరునవ్వు అక్కడున్న వారందరికీ మరింత సంతో షాన్నిచ్చింది.చిన్నారి చేతిని పట్టుకుని కూర్చో బెట్టిన శ్రీకాంత్ –"నీ ఆశీర్వాదం నీ ప్రేమ నాకు పెద్ద బలం. నీలాంటి పిల్లల కోసం మరింతగా పనిచేస్తా" అని చెప్పడం ఆ క్షణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది.

## పంచాయతీ ఎన్నికల వేళ అక్రమ మద్యం పట్టివేత

**సూర్య : నాగిరెడ్డిపేట్**




మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని గురువారం రాత్రి పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. జలాల్ పూర్ గ్రామంలోని ఒక వ్యక్తి ఇంట్లో అక్రమంగా మద్యాన్ని దాచి పెట్టారన్న సమాచారం మేరకు పోలీసులు ఆ వ్యక్తి ఇంటిపై దాడులు జరిపి 22 వేల 770 రూపాయల విలువైన 115 క్వాటర్లు, 9100 రూపాయల విలువైన మీరు బాటిల్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఎన్నికల కోడ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమంగా మద్యాన్ని నిలువ ఉంచడం, ఓటర్లకు పంచిపెట్టడం లాంటి పనులు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలోనే ఉంటా

**సూర్య బీబీపేట**



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అయిన సుతారి మమత,రమేష్ గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోవడం జరిగింది. ఈ విషయంపై శుక్రవారం వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ బీబీపేట సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంచడం జరిగిందని, కానీ ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజమని అన్నారు. తాను ఓడిపోయినప్పటికీ ఎల్లప్పుడు ప్రజా క్షేత్రంలోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నాడు.అలాగే తాను అమలు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలు సైతం ఆపబోమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలు పొందే అవకాశం ఉండవచ్చని, అందుకే ప్రస్తుతం తాను ఓడిపోయాను కావచ్చు అని తెలిపారు. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నానని అన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

**సూర్య రాజంపేట**

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలంలో రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన దుబ్బాని శ్రీకాంత్ ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఇమ్రాన్ శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు.. రాజంపేట మండలం మున్నూరు కాపు సంఘం తోపాటు మేకల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కలిసి సర్పంచ్ దుబ్బాని శ్రీకాంత్ ఉపసర్పంచ్ ఇమ్రాన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి బొకే అందజేసి సీట్లను పంచారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులతోపాటు గొల్ల కురుమ సంఘం నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.